ప్రజాశక్తి

శనివారం 19 ఏప్రిల్ 2025 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

ఇల్లు పోయే.. కొత్త ఇల్లు రాకపోయే..



విమానాశ్రయ నిర్వాసితులకు ఇంకా నిరాశే

ఏడేళ్లుగా పరిష్కారం కాని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ

ప్రజాశక్తి-గన్నవరం

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దీంతో సుదీర్ఘకాలంగా నిర్వాసితులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇళ్ల స్థలాలు అప్పగించే పరిస్థితి లేదు. గన్నవరం మండలం దావాజీగూడెంలో కేటాయించిన స్థలాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

గత వైసిపి ప్రభుత్వ స్థలంలో మౌలిక సదుపాయల కల్పన, గృహ నిర్మాణాలకు నిధులకు నిధులు ఇవ్వకపోవడంతో నిర్వాసితుల ఆశలు అడియాశలయ్యాయి. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం కూడా పది నెలలైనా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలో అడుగు ముందుకు వేయలేదు. గత ప్రభుత్వం నిర్వాసితులతో పలుమార్లు చర్చలు జరిపి లాటరీ పద్ధతిలో ఐదు సెంట్ల చొప్పున ప్లాట్లు కేటాయించింది. నిర్వాసితులు చెల్లించాల్సిన రూ.3.78 కోట్లు స్టాంప్ డ్యూటీ మినహాయించి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి దస్తావేజులను అందజేసింది. నిర్వాసితుల గృహ నిర్మాణాలకు రెండు దఫాలుగా రూ.9 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించింది. దీనికిగాను గృహ నిర్మాణాలు, రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలికసదుపాయల కల్పనకు రూ.80.48 కోట్లు మంజూరు చేసేందుకు అంగీకరించింది. అయితే నిధులు మంజూరయ్యే సమయానికి ఎన్నికల నిబంధనల కారణంగా నిధులు ఆగిపోయాయి. విమానాశ్రయ విస్తరణకు 2016లో అప్పటి టిడిపి ప్రభుత్వం దావాజీగూడెం, అల్లాపురం, బుద్ధవరం గ్రామాల పరిధిలో 423 కుటుంబాలకు చెందిన ఇళ్లు, స్థలాలను గుర్తించింది. వీరికి గృహ నిర్మాణాల నిమిత్తం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద చిన్న ఆవుటపల్లి గ్రామ పరిధిలో సుమారు 52 ఎకరాలను సమీకరించింది. సదరు స్థలంలో మెరక పనులు మినహా మౌలిక సదుపాయలు కల్పించకపోవడంతో ప్లాట్ల కేటాయింపు జరగలేదు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మరోవైపు భద్రత కారణాల దష్ట్యా రన్వేకు అతిసమీపంలో ఉన్న ఇళ్లను తొలగించాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎప్పటి నుంచో అధికారులపై ఒత్తిడి తీసుకువస్తోంది. అయితే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గృహనిర్మాణాలు పూర్తయితేగాని (మిగతా 2లో)

ప్రవేశాలపై ప్రభావం

- **సగటుకు ఉత్తీర్ణతకు దూరంగా ప్లస్ టూ పాఠశాలలు**
- **మౌలిక వసతులు, సిబ్బంది భర్తీపై ప్రభుత్వం నిర్లక్ష్యం**

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మొదటి, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. జిల్లాలోని ప్రభుత్వ ప్లస్ టూ పాఠశాలల్లోని విద్యార్థులు మాత్రం సగటు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలపైనా ప్రభావం చూపే పరిస్థితి ఏర్పడింది. పది ఫలితాలు వెలువడిన వెంటనే అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభించే క్రమంలో ప్లస్ టూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల్లో నాణ్యత పెంచడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్, సీనియర్ కళాశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. మచిలీపట్నం, అవనిగడ్డ, మొవ్వ, బంటుమిల్లి, పామర్రుల్లో మాత్రమే ప్రభుత్వ కళాశాలలున్నాయి. దీంతో పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ప్రయివేటు విద్యా సంస్థల్లో భారీ మొత్తాల్లో ఫీజులు చెల్లించి చదువుకుంటున్నారు. ఈ పరిస్థితితో పది ఉత్తీర్ణత సాధించిన బాలికల్లోనూ డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటున్నాయని ప్రభుత్వం గుర్తించింది. 2022 సంవత్సరంలో మండలానికి ఒకటి చొప్పున జిల్లాలోని 24 ఉన్నత పాఠశాలలను ప్లస్ టూ పాఠశాలలుగా మార్చింది. మొదటి, ద్వితీయ సంవత్సర ఇంటర్‌మీడియట్ విద్యకు ప్రవేశాలను కల్పించింది. పూర్తిస్థాయిలో బోధన సిబ్బందిని నియమించకపోవడం, మౌలిక వసతులు కల్పించకపోవడంతో ఈ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. ఈ పరిస్థితి ఫలితాలపైన ప్రభావం చూపుతోంది.

ఫలితాలు వ్యత్యాసం ఇలా

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 23,219 మంది పరీక్షలు రాయగా 19,743 మంది 85 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ప్లస్ టూ పాఠశాలల్లో 282 విద్యార్థులకూ 118 మంది 41.8 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సగటుకన్నా 43.2 శాతం ప్లస్ టూ విద్యార్థులు ఫలితాల్లో వెనుకబడ్డారు. ద్వితీయ సంవత్సరంలో 19,133 మందికి 17,708 మంది 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్లస్‌టూలో పరిశీలించినప్పుడు 232 మందికి 152 మంది 65.5 శాతంగానే ఉంది. ద్వితీయ సంవత్సరంలో ఈ వ్యత్యాసం 27.5 శాతంగా ఉంది.

ప్లస్ వన్, టూ గ్రూపుల్లో ఫలితాలు ఇలా

ప్లస్ టూ పాఠశాలల్లో ఎంపిసి, బైపిసి, సిఇసి మూడు గ్రూపులను ప్రవేశపెట్టారు. మొదటి సంవత్సరం ఎంపిసి (మిగతా 2లో)



అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్‌ను పరిశీలిస్తున్న మంత్రి అనిత, ఎంఎల్ఎ గద్దె

సాంకేతికతతో అగ్ని ప్రమాదాలు నివారణ

- **విపత్తు సమయాల్లో అగ్నిమాపక సేవలు అమోఘం**
- **హోం మంత్రి వంగలపూడి అనిత**
- **ట్రెండ్‌సెట్ మాల్లో ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిల్**

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సాంకేతికతను అందిపుచ్చుకుని అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, విపత్తు సమయాల్లో అగ్నిమాపక సిబ్బంది సేవలు అమోఘమని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విపత్తు స్పందన, (మిగతా 2లో)

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

... వార్తలు లోపలి పేజీల్లో



విజయవాడ గుణదలలో సిలువ యాత్ర నిర్వహిస్తున్న క్రైస్తవులు

ప్రజలు కష్టాల్లో... కార్పొరేటర్లు విహారయాత్రలో !

- **42 మంది విఎంసి కార్పొరేటర్లు సన్నద్ధం**
- **రూ.60 లక్షలకు పైగా ఖర్చు**
- **యాత్రకు దూరంగా సిపిఎం**



ప్రజాశక్తి-విజయవాడ

ప్రజలు కష్టాలు, భారాలతో సతమతమవుతుంటే కార్పొరేటర్లు మాత్రం జనం వివిధ రూపాల్లో చెల్లించిన పన్నుల డబ్బుతో సరదాల కోసం విహార యాత్రకు బయలుదేరే సన్నాహాల్లో తలమునకలై ఉన్నారు. ఏకంగా 15 రోజులు... మూడు రాష్ట్రాలు... ఆరు నగరాలు (కార్పొరేషన్లు), వీటి పరిధిలోని అన్ని రకాల ప్రాముఖ్యత కల్గిన యాత్రా స్థలాలు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, నదులు, సముద్రాలు ఇలా అన్ని రకాలుగా విజిట్ చేసి, ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ టూర్‌కయ్యే ఖర్చు అక్షరాల రూ.60 లక్షల పైమాటేనని సంబంధిత అధికారుల దగ్గర నుంచి కార్పొరేటర్ల వరకు వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్పొరేటర్ల టూర్ కోసం అక్షరాల రూ.70 లక్షలు కేటాయించి వైసిపి కౌన్సిల్ ఆమోదించింది. ప్రస్తుతం అడ్వాన్స్ కింద రూ.20 లక్షలు దొడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ అండ్ ట్రావెల్స్‌కు నగరపాలక సంస్థ చెల్లించింది. ఈ విజ్ఞాన (విహార) యాత్రకు 42 మంది కార్పొరేటర్లు, మరో ఐదుగురు నగరపాలక సంస్థ స్టాఫ్ వెళ్తున్నారు. వీరిలో 24 మంది అధికార వైసిపి కార్పొరేటర్లు కాగా, (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

సాంకేతికతతో అగ్ని ప్రమాదాలు నివారణ

అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్‌సెట్ మాల్లో శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్‌లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అగ్ని మాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ.250 కోట్లు కేటాయించామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, అగ్నిమాపక శాఖ సంచాలకులు మురళీ మోహన్, అడిషనల్ డైరెక్టర్లు జి.శ్రీనివాసులు, టి.ఉదయ్‌కుమార్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఈ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలపై ప్రభావం

గ్రూపులో 88 మంది పరీక్షలు రాయగా 43 మంది 48.86 శాతం, బైపిసిలో 162 మందికి 56 మంది 34.57 శాతం, సిఇసిలో 32 మందికి 19 మంది 59.38 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి 89 మందికి 57 మంది 64.04 శాతం, బైపిసి 110 మందికి 70 మంది 63.4 శాతం, సిఇసి 33 మందికి 25 మంది 75.76 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

అడ్మిషన్లు ఎలా ?

పది ఉత్తీర్ణత తర్వాత భవిష్యత్‌కు ఇంటర్మీడియట్ విద్య కీలకం. ఫలితాలు ప్రచారం ప్రాతిపదికగా ప్రయివేటు విద్యా సంస్థలకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్లస్‌టూ పాఠశాలల్లో ఫలితాలు పేలవంగా ఉండటంతో దీని ప్రభావం అడ్మిషన్లపైన పడే పరిస్థితి ఉంటుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ప్లస్ టూ పాఠశాల్లో విద్యా ప్రమాణాల్లో నాణ్యత పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటుందో ప్రభుత్వం ముందుగానే ప్రకటించడం ఉపయుక్తంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

50 వేల టన్నుల రబీ ధాన్యం కొనుగోలే లక్ష్యం

పౌర సరఫరాల ఎన్‌టిఆర్ జిల్లా మేనేజర్ సతీష్

ప్రజాశక్తి – విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు లక్ష్యం 50 వేల టన్నులుగా ఉందని జిల్లా పౌర సరఫరా శాఖ మేనేజర్ టి.వి.సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 107 రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కెలు) ఉన్నాయని తెలిపారు. రబీలో 20,422 హెక్టార్లలో వరి సాగు జరిగిందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 2వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గోనె సంచులతోపాటు ఆర్‌ఎస్‌కెల్లో అవసరమైన లేబర్, రవాణా వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గోనె సంచులు, రవాణా వాహనాలు అవసరమైన వారికి ముందస్తుగా కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాకు గ్రేడ్ – ఎ రకం రూ.2,320, కామన్ రకం రూ.2,300 ఇస్తున్నట్లు తెలిపారు. పిఎసిఎస్‌ల ఆధ్వర్యాన 77 ఆర్‌ఎస్‌కెలు, డిసిఎంఎస్‌ల ఆధ్వర్యాన 30 ఆర్‌ఎస్‌కెలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 107 ఆర్‌ఎస్‌కెలకుగాను తిరువూరు డివిజన్ పరిధిలో 41, విజయవాడ డివిజన్ పరిధిలో 25, నందిగామ డివిజన్ పరిధిలో 41 ఆర్‌ఎస్‌కెలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 21,936 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,624 మంది రైతుల వద్ద నుండి రూ.46.19 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీనిలో రైతులకు మొత్తం రూ.35.63 కోట్లు చెల్లించామని, మరో రూ.5.57 కోట్లు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఒక పంట కాలంలో ఒక రైతు నుండి గరిష్ఠంగా 25 ఎకరాల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంటియు 1010 రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వాతావరణం దృష్ట్యా రైతులకు 1,000 తార్పలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సెల్ నెంబర్ 7702003571 అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి – విజయవాడ

నగరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగర పాలక సంస్థలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, సిబ్బందితో ఆయన శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శనివారం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. చెత్తపై అవగాహన కార్యక్రమాలు పెంచాలని, ప్రజలు కాల్వల్లో, చెత్త బుట్టల్లో వేయకుండా స్వీకరించాలని తెలిపారు. నగరంలోని మూడు జోనల్ కార్యాలయాల్లోనూ, ప్రతి డివిజన్లోనూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి చెత్తపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రజలు కష్టాల్లో... కార్పొరేటర్లు విహారయాత్రలో !

టిడిపి 15, జనసేన ఇద్దరు, బిజెపి మరొకరు ఉన్నారు. ఒక్క సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మాత్రమే దీనిని పూర్తిగా వ్యతిరేకించి, వెళ్లడానికి నిరాకరించారు. ప్రజల సొమ్ముతో విజ్ఞాన (విహార) యాత్రలు ఏమిటనే దిశగా సత్యబాబు ప్రశ్నిస్తున్నారు. విఎంసి తరుపున ఒక్కొక్కటి రూ.90 వేలు అంచనా విలువ కల్గిన ల్యాప్ ట్యాప్‌లను వైసిపి, టిడిపి కార్పొరేటర్లందరూ తీసుకోగా, సిపిఎం కార్పొరేటర్ మాత్రమే వ్యతిరేకించి , తీసుకోవడానికి నిరాకరించారు. ఈ కౌన్సిల్ ఏర్పడిన తరువాత ఇది మూడో విజ్ఞాన (విహార) యాత్ర. అయితే ఈ మూడు సార్లు కూడా సిపిఎం ఫ్లోర్‌లీడర్ వ్యతిరేకించడం గమనార్హం. నగరపాలక సంస్థలో 64 మంది కార్పొరేటర్లు, మరో ఐదుగురు కో–ఆప్షన్ సభ్యులు ఉంటే...వారిలో 42 మంది వెళ్తుండగా, వీరికి సహాయంగా విఎంసి స్టాఫ్ తరుపున మరో ఐదుగురు కూడా వెళ్తున్నారు. మొత్తం వెళ్తున్న 47 మందికి అధికారికంగా టికెట్స్ బుక్ చేశారు.

ఈ నెల 21న బయలు దేరే కార్పొరేటర్లు వచ్చే నెల 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడకు చేరుకుంటారు. విజ్ఞాన (విహార) యాత్ర పేరుతో వెళ్తున్న కార్పొరేటర్లు దక్షిణాది రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల పరిధిలోని పలు కార్పొరేషన్లతో పాటు యాత్రా, పర్యాటక ప్రదేశాలు సందర్శించనున్నారు. ప్రధానంగా బెంగుళూరు మునిసిపల్ కార్పొరేషన్, మైసూర్, త్రివేండ్రం, కొచ్చిన్, నాగర్ సోల్ (కన్యాకుమారి), మధురై మునిసిపల్ కార్పొరేషన్లను సందర్శించి, వీటిల్లోని పాలనా తీరు, సంక్షేమ–పలు అభివృద్ధి పథకాల అమలు తీరును పరిశీలిస్తారు. 21న ఉదయం 7 గంటలకు బయలుదేరు కార్పొరేటర్లు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 10.30 గంటలకు బెంగుళూరు చేరుకుంటారు. అక్కడి నగరపాలక సంస్థ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. బెంగుళూరు–మైసూరు–ఊటి– కొడైకెనాల్–మధురై, కన్యాకుమారి–త్రివేండ్రం–నాగర్‌కోయల్ నగరపాలక సంస్థ, చివరకు మధురై నుంచి బయలు దేరి మధ్యాహ్నం సమయములో విజయవాడకు చేరుకుంటారు. ఆయా రాష్ట్రాలు– నగరాల పరిధిలో ఉన్న అన్ని రకాల యాత్రాల స్థలాలు, పర్యాటక ప్రదేశాల్లో ఏ ఒక్కటీ కూడా మిస్ కాకుండా విజిట్ చేసే విధంగా టూర్ షెడ్యూల్ వివరిస్తుంది. విజయవాడ నుంచి బెంగుళూరు, అలాగే మధురై నుంచి విజయవాడకు పోనూరాను విమానాల్లోనే ప్రయాణిస్తారు. కొంత రోడ్డు మార్గం ద్వారా ప్రయాణిస్తారు.

ఉపయోగం "జీరో"

కార్పొరేటర్ల విజ్ఞాన (విహార) యాత్ర ఎంత వరకు నగరపాలక సంస్థకు ఉపయోగపడుతుందని గత అనుభవాలను పరిశీలిస్తే "జీరో" అని నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక అరకోటి రూపాయలకు పైగా నగరపాలక సంస్థపై భారమేనని అంటున్నారు. గతంలో కాశ్మీర్, ఆ తరువాత మధ్యప్రదేశ్ వెళ్లిన సందర్భంలో అక్కడి విజిట్ చేసిన అంశాలు, వాటిపై కార్పొరేటర్లలో వచ్చిన అవగాహన, వాటి అమలు, విజయవాడకు ఉపయోగపడిన తీరును నగర ప్రజలు మననం చేసుకుంటున్నారు. ఆయా నగరాల్లో అమలు చేస్తున్న ఏ ఒక్క మంచి పథకాన్ని ఇక్కడ పరిచయం చేయడం, దానిని అమలు చేయడం లేదని అధికారులుసైతం వ్యక్తం చేస్తున్నారు. విఎంసికి భారమే గాకుండా కార్పొరేటర్లందరూ 15 రోజుల పాటు విహార యాత్రలో ఉంటే...స్థానిక ప్రజలు పడే బాధలు ఆలకించే నాధుడే లేకుండా పోయే అవకాశం ఉందని చెప్పక తప్పదు. ఏతా–వాత విఎంసిపై భారంతో పాటు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయే పరిస్థితి ఎదరవుతుంది.

NOTICE

Under Instructions of my Client Smt. Deepthi Saggurthi @ Kancharla Deepthi W/o Kancherla Srikanth, aged about 39 years old, R/o H.No.59A-16-5/1, RTC Colony, Vijayawada-520008, I am authorised to publish the following notice:

That my Client named above hereby asserts that she is the absolute owner of the property admeasuring -

258 square yards together with their building thereon bearing H/No.64-1-18, Krishnaveni School Road, situated in R.S.No.68/13 (S.No.202), Patamata Village, Vijayawada Taluk, NTR District, Andhra Pradesh,

- having acquired the same from Late Smt. Kancharla Rushendra Mani, by her last WILL dated 20-09-2021. Thereafter, a Partition Deed bearing Document No.2255/2024 on the file of the Joint Registrar, Vijayawada, further solidified my Client's ownership over the above-described property.

Therefore, it is hereby declared that the property above described is the self-acquired property of my Client, having acquired the same vide Document No. 2255/2024 on the file of the Joint Registrar, Vijayawada, and no other person has any vested interest in the said property.

Any person aggrieved shall raise their objections within 15 days from today.

SANKU DURGA RAMACHANDRA RAO
ADVOCATE – HIGH COURT OF ANDHRA PRADESH & TELANGANA
Flat No.207, 3rd Floor, KNR PRIME Apartments, Tadepalli, Guntur District, Andhra Pradesh - 522501
Phone No. 7673957702

ఇల్లు పోయే...
కొత్త ఇల్లు రాకపోయే...

నిర్వాసితులు ప్రస్తుతం ఉన్న ఇళ్లను ఖాళీ చేసేందుకు సుముఖత చూపడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం సదరు స్థలంలో రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సదుపాయలు కల్పించి, నిధులు మంజూరు చేస్తే గహ నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని నిర్వాసితులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే కొంత మంది ఎయిర్పోర్ట్ డ్రెయిన్ కోసం ఇళ్లు ఖాళీ చేసి అద్దె గహాల్లో నివాసం ఉంటున్నారు. గత ఎన్నికల ముందు టిడిపి కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు ఎయిర్పోర్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కరానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ స్థలానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏలూరు కాల్వపై కొత్త వంతెన నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ల్యాండ్ టు ల్యాండ్ కింద వెంచర్లలోని లబ్ధిదారులకు స్థలాల కేటాయింపు సమస్య కూడా ఇంకా పరిష్కారంకాలేదు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా వారికి స్థలాలు ఇచ్చేందుకు అజ్జంపూడి ప్రాంతంలో 56 ఎకరాలు సేకరించారు. ఆ భూమి ఖాళీగానే ఉంది. లబ్ధిదారులకు దాన్లో స్థలాలు కేటాయిస్తే విమానాశ్రయ విస్తరణ సమస్య చాలావరకు పరిష్కారం అవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి : సిపిఎం

ఎయిర్పోర్ట్ నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలని సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏడేళ్లుగా నిర్వాసితుల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వమైనా న్యాయం చేస్తుందనుకుంటే ఆచరణలో ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 10వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
E.A. No. 17/2024 in E.P. No. 340/2020 in A.O.P. No. 215/2017

Between :

వణుకూరి కళ్యాణి .... పిటీషనర్

మరియు

M/s. శ్రీరామ్ సిటీ చిట్స్ యూనియన్ మరియు ఫైనాన్స్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ : మచిలీపట్నం బ్రాంచ్, చల్లపల్లి గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా & వగైరా .... రెస్పాండెంట్స్

To,

2వ రెస్పాండెంట్ :

చేకుబోయిన రమేష్‌బాబు, S/o. సత్యనారాయణమూర్తి, గవర్నమెంటు హాస్పిటల్ అటెండర్, అవనిగడ్డ గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.A. No. 17/2024 in E.P. No. 340/2020 in A.O.P. No. 215/2017 లలో 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 02–05–2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10–30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 02–05–2025

మచిలీపట్నం.

ది.18–4–2025

శ్రీపతి బాలసుబ్రహ్మణ్యం
పిటీషనర్ తరపు న్యాయవాది.

ప్రకటన

మా క్లయింట్లు చీకోటి రామ్‌చందర్ S/o చీకోటి కృష్ణమూర్తి R/o సాయిరత్నా ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం.302, విజయవాడ. గరికపాటి ఆంజనేయ ప్రసాద్ S/o గరికపాటి రాఘవయ్య, R/o ఖమ్మంజిల్లా, ఖమ్మం టౌన్ వారి తరపున తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ క్రింద చూపబడిన ఆస్తులను కొనుగోలు చేయదలచి ల్యాండ్ యజమానికి అడ్వాన్సు చెల్లించి వారి వద్దన ఉండి విక్రయ అగ్రిమెంటును పొందివున్నారు. విక్రయ అగ్రిమెంటు తదనంతరం నా క్లయింటు క్రయ ధనం చెల్లించుటకు సిద్ధంగా వుండి ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ల్యాండ్ యజమానిని సంప్రదించగా సదరు ఆస్తుల యందు సివిల్‌దావా పెండింగ్‌లో వున్నదని, దాని యందు తీర్పు రాగానే నా క్లయింటు వద్ద మిగిలిన క్రయధనం తీసుకొని నా క్లయింటుకు సేల్‌డీడ్‌పై ఆస్తిని రిజిస్టర్ చేసి ఇవ్వగలవారమని తెలియపరచి వున్నారు. కాగా నా క్లయింట్‌ను మోసగించాలనే ఉద్దేశ్యతో వేరే వ్యక్తులతో కుమ్మక్కై నామమాత్రపు పత్రాలను సృష్టించి ఈ ఆస్తులను అన్యాక్రాంత పరచనున్నారని తెలియవచ్చినది.

విస్తీర్ణం	R.S.No.	గ్రామం	SRO Limits	ల్యాండ్ యజమాని
1) Ac.0.15	105/2	ఆముదాలపల్లి ఉంగుటూరు మండలం కృష్ణాజిల్లా.	గన్నవరం	దాసరి సుశీల
2) Ac.1.50	103/2 104/3	ఆముదాలపల్లి	గన్నవరం	– డిటో–
3) Ac.0.85	105/2	ఆముదాలపల్లి	గన్నవరం	నాగులపల్లి రాజాబెన్‌హర్
4) Ac.2.00	104/3	ఆముదాలపల్లి	గన్నవరం	1) పర్వతనేని దుర్గారాణి 2) దాసరి సునీల్ 3) సుంకర సుబ్బారావు H/o Late మణికుమారి
5) Ac.0.50	105/2	ఆముదాలపల్లి	గన్నవరం	పర్వతనేని దుర్గారాణి

ఈ ఆస్తులకు సంబంధించి ఎవరైనను ఎట్టి క్రయ, విక్రయాలు జరిపినను మా క్లయింటును బైండు చేయజాలవు. తదుపరి నా క్లయింట్ తీసుకోబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కావలసి వుంటుంది.

నీరుకొండ శ్రీనివాసరావు,
వైట్ల కృష్ణ ప్రసన్న,
అడ్వకేట్స్, విజయవాడ.
సెల్ : 9849253811.

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి


మాట్లాడుతున మాదాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని మే నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉయ్యూరు శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ భారీ పరిశ్రమలను ప్రైవేటీకరణ పేరుతో బడా గుత్తేదారులకు కట్టబెట్టడానికి సిద్ధమైందని సమైక్యంగా వ్యతిరేకించి సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం పని దినాలను పెంచి దినసరి వేతనం 600కు పెంచాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతు భరోసా20 వేల రూపాయలను ఇవ్వాలని, కౌలు రైతులకు భూ యజమాని సంతకం మినహాయించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అనేక డిమాండ్లతో కూడిన అంశాలను సమావేశంలో తెలిపారు. గ్రామ పట్టణ మండల కేంద్రాలలో సమ్మె, నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శీలం నారాయ ణరావు పవన్ కుమార్ రైతు సంఘం నాయకులు అన్నే సుబ్బారావు కోసూరు శివ నాగేంద్రం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ స్వామి పంచకర్ల రంగారావు, కళ్ళం వెంకటేశ్వరరావు , బసవరాజు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్ జంక్షన్ – విజయవాడ రోడ్ వేలేరు క్రాస్ రోడ్ వినాయకుడి గుడి సమీపంలో వీరవల్లి వైపు సర్వీస్ రోడ్ లో వెళుతున్న కారును బైక్ ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. తేలప్రోలు నుండి హనుమాన్ జంక్షన్ వెళ్తున్న టు వీలర్ వాహనదారుడు వేలేరు క్రాస్ రోడ్ వద్ద హనుమాన్ జంక్షన్ సర్వీస్ రోడ్ లోకి వెళుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టి అక్కడికక్కడడేషేక్ బాబు ఫక్ృద్దీన్ (51) దుర్మరణం చెందాడు. హనుమాన్ జంక్షన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాడీని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు విచారణ చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : తాడేపల్లి మున్సి పాలిటీ పరిధిలోని పలు డ్రైనేజీలను ఎంపి వల్లభనేని బాలశౌరి, పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్‌లు శంకుస్థాపనలు శుక్రవారం చేశారు. కానూరు మహాదేవపురంలో 40 లక్షల రూపాయలతో మాణిక్య నగర్ నుండి మెయిన్ రోడ్ వరకు, 39 లక్షల రూపాయలతో మాణిక్య నగర్ నుండి ఒల్డేజ్ హెూమ్ రోడ్ వరకు, 35 లక్షల రూపాయలతో మిటాయి షాప్ నుండి కానూరు పెట్రోల్ బంకు వరకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రేపు ప్రజారోగ్య వేదిక సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం 4వ అంతస్తులో జన విజ్ఞాన వేదిక, ఎంబి విజ్ఞాన కేంద్రం, ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుంది. "వైద్య ఆరోగ్య రంగం, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ – ప్రభావాలు", "ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య బడ్జెట్ – విశ్లేషణ" అంశాలపై జరిగే ఈ సదస్సుకు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రమణయ్య అధ్యక్షత వహిస్తున్నారు. ఈసదస్సులో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ పి.వి రమేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సమరం, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.రామ్ ప్రసాద్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.పూర్ణానంద్, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు పాల్గొంటారు. ఈ మేరకు ప్రజారోగ్య వేదిక ఆర్గనైజింగ్ కన్వీనర్ జి.విజయ్ ప్రకాష్, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు.

భూసార పరీక్షలతో రైతులకు ప్రయోజనం


భూసార పరీక్షలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి మోపిదేవి : వేసవిలో రైతులు మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించడం ద్వారా భూమి సారం పై అవగాహన ఏర్పడుతుందని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి సుధారాణి పేర్కొన్నారు. తద్వారా రైతులు తమ పొలంలో ఏ ఎరువులు వాడాలి ఏమి వాడకూడదు అని అవగాహనతో పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆర్థికంగా రైతులు ప్రయోజనం పొందుతా రన్నారు . శుక్రవారం ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బందం మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక, వెంకటాపురం గ్రామం లో మట్టి నమునాల సేకరణ, భుసార పరిక్షల ప్రధాన ఉద్దేశం పై సాముహిక చర్చ తో పాటు నైపుణ్య ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మట్టి నమూన సేకరణ, మట్టి పరిక్షల వలన ఉపయోగం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకం గురించి వివరించారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి మాట్లాడుతూ మట్టి పరీక్షలు చెయ్యడం వలన ఉదజని సూచిక, లవణ సూచిక, నత్రజని, బాస్వరం, పోటాష్ మరియు సూక్ష్మ పోషకాలను ఎంత మోతాదులో ఉంటాయో అలాగే సమస్యాత్మక నేలలు గురిచి మట్టి పరిక్ష చేయడం వలన తెలుస్తుందని వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల లో భుసార పరిక్షా కేంద్రంలో భుసార పరీక్షలు చేస్తున్నామని అవసరమైన రైతులు మట్టి పరిక్షలు చేయించుకోవాలనుకున్నావారు కే.వి.కే, ఘంటసాలకు సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.వి.మంజు వాణి, డా.బి.నవీన్, శ్రీ.జె.యశ్వంత్ హాజరై ఎన్జీరంగా యూనివర్సిటీ బాపట్ల అగ్రికల్చరల్ బి.యస్సి విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా మానవహారం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో చింతచెట్టు సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకు ముస్లిం సోదరులు మానవహారం చేపట్టారు. పెద్ద ఎత్తున యువకులు మత గురువులు జేఏసీ సభ్యులు ఈ మానవహారంలో పాల్గొని వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు



పోరాడుతామని నినాదాలు చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ రహ్మతుల్లా, ఉపాధ్యక్షులు రాషద్ హుస్సేన్, సెక్రటరీ ఫెరోజ్, షఉకూరి, ఆబెద్, ఇస్మాయిల్,అజీజ్,జహంగీర్ వందల సంఖ్యలో యువకులు పాల్గొన్నారు

అగ్నిప్రమాదాల నివారణపై కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అస్కారం ఉందని, వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా వాటిని నివారించవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జె.ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు 5వ రోజు స్దానిక బంటుమిల్లి రోడ్‌లోని గల రావి ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, బైపాస్ రోడ్డు నందు గల అయ్యప్ప గ్యాస్ ఏజెన్సీస్‌లో పని చేయుచున్న సిబ్బందికి, గుడివాడ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలను ఎలా అర్పాలో ప్రయోగపూర్వకంగా తెలియజేసి ఫైర్‌ఎక్స్‌టింగ్ విషర్స్ వినియోగాన్ని చూపించారు. అనంతరం ప్రజల అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చెట్టును ఢీకొని వ్యక్తి మృతి


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనం వద్ద కరకట్టపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరొక వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల అందించిన వరాల మేరకు ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామానికి చెందిన దాసి వెంకటేశ్వరరావు(42), గరికముక్కు శ్రీను బైక్ పై విజయవాడ వెళ్లి వస్తుండగా పాపవినాశనం సమీపంలో ఆశ్రమం సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టారు. దింతో వెంకటేశ్వరరావు సంఘటన స్థలంలోనే మతి చెందగా శ్రీను కాలు విరిగింది. స్థానికులు 108 సమాచారం అందించగా మోపిదేవి 108 ఇఎంటి సిహెచ్ వెంకట నరసయ్య, పైలెట్ దిలీప్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని గాయాలు పాలైన శ్రీనును మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొద్ది సేపటికి ఇంటికి చేరుకోవాల్సిన వెంకటేశ్వరరావు హఠాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై కె. ప్రతాప్ రెడ్డి సంఘటనా స్థలాని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి ధీరజ్ వినీల్

ఆలయాల్లో చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

- లక్షన్నర వెండి వస్తువులు, 20 కిలోల రాగి వైర్లు స్వాధీనం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మల్లాయి పాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీ, శ్రీదేవి నగర్ సాయిబాబా మందిరంలో చోరీకి గురైన వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యక్తి అరెస్టు చేశారు. శుక్రవారం స్థానిక తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన శ్రీదేవి నగర్‌లోని సాయిబాబా మందిరంలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడు పప్పుల ప్రభు కుమార్‌ను వివిధ సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా ఎస్సై చంటిబాబు తన సిబ్బందితో శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్దనుండి 1 వెండి శర గోపం, 1 వెండి కిరీటం, 2 బాబా వెండి పాదుకలు, 1 డిజైన్ గల వెండి పళ్ళెం, 1 చిన్న వెండి పళ్ళెం మొత్తం రూ.1.5లక్షలు విలువ చేసే 1.400 కేజీల విలువ గలిగిన 13 రకాల వెండి వస్తువులతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చెందిన సుమారు రూ. 50,000లు విలువచేసే 20 కిలోల రాగి వైరును నిందితుని వద్దనుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై గతంలో భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో అలాగే రాజానగరం పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పి చేతుల మీదుగా ఎస్సై చంటి బాబుకి, సిబ్బందికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, ఎస్సై ఎన్ చంటిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : నగర పరిధిలోని డిమార్ట్ పరిసర ప్రాంతంలో గురువారం ట్రాక్టర్ ద్విచక్రవాహనదారుడిని ఢీకొన్న ఘటనలో పశ్చిమగోదావరి జిల్లా మాదాలగూడెం గ్రామంకు చెందిన వడ్డే పెంటయ్య (78) చికిత్సపొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కొన్ని సంవత్సరాల క్రిత పశ్చిమగోదావరి జిల్లా నుండి వచ్చి మచిలీపట్నంలో స్థిరపడ్డారు. వాటర్ ట్యాంక్ ట్రాక్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. చిలకలపూడి ఎస్ఐ సత్యనారాయణ వాటర్ ట్యాంక్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆందోళన చేస్తున్న సత్యబాబు, స్థానికులు, నాయకులు

పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 49, 50 డివిజన్లకు సంబంధించిన నన్నే సాహెబ్ వీధి రోడ్డు నిర్మాణ పనులు రూ.19.95 లక్షల వ్యయంతో డిసెంబర్లో ప్రారంభించి మధ్యలో అసంపూర్తిగా వదిలేయడంతో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ మేరకుఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం మంజూరై నెల రోజుల్లో పూర్తి చేయవలసిన రోడ్డు పనులు నాలుగు నెలలు అవుతున్న పూర్తి చేయలేరా అంటూ ప్రశ్నించారు. ముందస్తుగా పన్నులు వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ సకాలంలో పనులు పూర్తి చేయడంలో చూపించండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది పన్నులు పెంచుతూ ఆరు నెలలు గడవకముందే 24 శాతం పెనాల్టీలు వేస్తున్న కార్పొరేషన్ పాలకులు సకాలంలో పనులు పూర్తి చేయడం చేతకాదా? మంచినీరు కొరతతో రంగు మారిన నీటితో మురికి నీరు ఇబ్బందులతో అల్లాడుతున్న ప్రజలకు తవ్వి వదిలేసిన రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని మండిపడ్డారు. ప్రజల దగ్గర వసూలు చేస్తున్న పన్నును పనులు చేసిన కాంట్రాక్టులకు చెల్లించకుండా అభివృద్ధి పనులు ఏ రకంగా ముందుకు సాగుతాయంటూ ప్రశ్నించారు. ప్రతి ఏటా 15 శాతం ఆస్తి పనులు పెంపుదలపై చూపిస్తున్న శ్రద్ధ సకాలంలో పనులు పూర్తి చేయడంలో చూపించాలంటూ కోరారు. సోమవారానికి ఈ రోడ్డు పనులు పూర్తి చేయకుంటే మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నగర కమిటీ సభ్యులు పి రాజు, డివిజన్ నాయకులు ఎన్ గురప్ప. జి శ్రీను ఎస్.కె వలి. ఎస్.కె మీరు. పి శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరం హైవేపై నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే ఇద్దరు వ్యక్తులు మతి చెందారు. మతులు జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి భాస్కరరావు, రుద్రపోగు వెంకటేశ్వర్లు. గురువారం రాత్రి వేదాద్రి గ్రామం నుండి యేసుక్రీస్తు మాల ధరించి గుణదల మేరీ మాత చర్చికి కాలిబాటన బయలుదేరారు. గత రాత్రి అనాసాగరం ఫ్లైఓవర్ వద్దకు కాలి బాటన వస్తున్న వీరిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళినట్లుగా సమాచారం. ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృత దేహాలను నందిగామ మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

గంపలగూడెం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైనట్లు గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. వినగడప గ్రామ నివాసి గంధం వెంకటేశ్వర్లు (42) ద్విచక్ర వాహనంపై సరుకుల కొనుగోలుకు గంపలగూడెం వచ్చి పోతూ, ముందున్న వాహనాన్ని ఢీకొన్నట్లు చెప్పారు. వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు కాగా, తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరిస్తూ, చికిత్స పొందుతూ, గురువారం రాత్రి మృతి చెందినట్లు చెప్పారు. భార్య గంధం కృపామణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతునికి ఇద్దరు పిల్లలు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి :

మండ్లపాడులో 500 మంది కంటి పరీక్షలు, మండ్లపాడు గ్రామంలో జయప్రద ఫౌండేషన్, కాకాని కంటి ఆసుపత్రుల సం యుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో సుమారు 500 మందికి పైగా రోగులు కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి కంటి అద్దాలకు ఆపరేషన్లకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు ఏలూరు గోపాలరావు, ఉమ్మినేని పుల్లారావు, నల్లజాల లక్ష్మీనరసింహారావు, గుత్తా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కూల్ డ్రింక్స్ మానేద్దాం - సహజ పానీయాలే తాగుదాం

జెవివి కరపత్రం ఆవిష్కరణ



కరపత్రిక ఆవిష్కరిస్తున్న జెవివి సభ్యులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక స్థానిక డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జెవివి కొండపల్లి శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం కూల్ డ్రింక్స్‌కు అలవాటు పడి అనారోగ్యానికి లోనవుతున్నారన్నారు. వీటిలో పోషక విలువలు ఉండవన్నారు. దీర్ఘకాలం తాగితే మధుమేహం వచ్చే అవకాశం ఉందన్నారు. కిడ్నీలో రాళ్ళు ఏర్పడతాయన్నారు జీర్ణ వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. సహజ పానీయాలు నిమ్మరసం, చెరుకు రసం, మసాలా మజ్జిగ, కొబ్బరి నీళ్ల, గంజితో షర్బత్, రాగి అంబలి, పానకం మొదలైన వాడటం వలన ఆరోగ్యానికి మేలు చేస్తాయని సోదాహరణంగా వివరించారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలకు చాంద్రస్ భావాలను అరికట్టడం శాస్త్రీయ విజ్ఞాన ఫలాలను సామాన్య ప్రజలకు అందేటట్లు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శాస్త్ర పరిశోధనను ప్రోత్సహించాలన్నారు. కొండపల్లి పట్టణ జెవివి శాఖచే ముద్రించబడిన కూల్ డ్రింక్స్ మానేద్దాం సహజపానియాలే తాగుదాం కరపత్రాన్ని డాక్టర్ మామిడి సీతారామారావు డాక్టర్ ఎం రత్నమోహన్రావు, బి.మురళీమోహన్ ఈ కామేశ్వరరావు ఎస్వీఎస్ఎస్ ప్రసాద్ ఎస్కే సర్దార్ సాహెబ్ ఏ ఎలమందయ్య సిహెచ్ మురళి ఆవిష్కరించారు. ఈ కరపత్రాన్ని కొండపల్లి పట్టణ ప్రజలకు, పరిసర గ్రామ ప్రజలకు అందజేశారు.

మంత్రి కెపి సారథి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి బిసి నాయకులు, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం కొండపల్లి యాదవుల బజార్ బావి సెంటర్‌లో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పురపాలక సంఘం అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు కొండపల్లి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిమాట ప్రసాద్, 9వ డివిజన్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల వెంకటేశ్వరరావు 181 వ బూత్ కన్వీనర్ గంపా శ్రీనివాసరావు తెలుగు యువత యువ నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన కె.కృష్ణ మూర్తి 1 లక్ష 11వేల 111 రూపాయలు విరాళం అందించారు. శుక్రవారం ఉదయం దేవస్థానంలో ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతకు, కుటుం బీకులకు దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

21న హుండీ లెక్కింపు

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో 21న ఉదయం 7.30 గంటలనుండి శ్రీ మల్లేశ్వర మహామండపం 6వ అంతస్తులో హుండీ లెక్కింపు జరుగుతుందని ఆలయ ఇఒ కె.రామచంద్ర మోహన్ తెలిపారు.

టీచర్ల మెడికల్ క్యాంపు విజయవాడలో ఏర్పాటు చేయాలి: యుటిఎఫ్

విజయవాడ :

టీచర్ల బదిలీలకు వీలుగా ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపు విజయవాడలో ఏర్పాటు చేయాలని యుటిఎఫ్ టీచర్లకు వేసవి సెలవుల్లో జరిపే బదిలీల్లో మెడికల్ క్యాంప్ విజయవాడలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఉమ్మడి కృష్ణా డిఇఒ, ఎన్‌టిఆర్ డిఇఒలకు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తెలిపారు. రాష్ట్రంలో ఈ వేసవి సెలవుల్లో జరిగే ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రాధాన్యత క్రమంలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, వికలాంగులను గుర్తించడానికి ఈ నెల 24,25,26 తేదీల్లో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో జనరల్ హాస్పిటల్‌లో ప్రభుత్వం వారు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వుల ద్వారా విద్యాశాఖ ప్రకటించిందన్నారు. ఈ ఉత్తర్వుల్లో మన ఉమ్మడి కృష్ణాజిల్లాలో బందర్‌లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కానీ ఉపాధ్యాయ బదిలీల విధానం కౌన్సెలింగ్ సిస్టమ్ ద్వారా 1998 నుండి జరుగుతున్నప్పటి నుండి విజయవాడలో కూడా మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి క్యాంపులు జరుపుతున్నారు. కానీ నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు, వికలాంగులు, తీవ్రమైన ఇబ్బందులకు గురికావాల్సి ఉందని కె.శ్రీనివాసరావు, సుందరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసి బందర్‌తో పాటు విజయవాడలో కూడా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

జిల్లావ్యాప్తంగా పలుచోట్ల అన్ని మందిరాల్లోనూ గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు, ఫాదర్లు, సంఘస్తులు చిన్నారులు, యువత పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శిలువను మోస్తూ యేసుక్రీస్తు శిలువలో మరణించడం వెనుక ఉన్న సంగతులను వివరిస్తూ శిలువ మార్గం కార్యక్రమాన్ని అన్ని చర్చిల ఆధ్వర్యంలో అన్ని చోట్లా నిర్వహించారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాపం చేత శపించబడిన ఈ లోకానికి పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు తనకు తానే బలిఅయ్యారనే విశ్వాసం వ్యక్తం చేస్తూ జరుపుకునే ఈ ఆరాధనలు అత్యంత భక్తి తో జరుపుకున్నారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు భక్తులకు దైవజనులు వివరించారు. **ఇబ్రహీంపట్నం :** మూలపాడులోని ఆర్‌సిఎం చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు ఇచ్చిన సందేశం మానవాళికి శాంతి సామరస్యం, సోదర భావం వాటిని అందరూ పాటించాలి. **విస్సన్నపేట :** ప్రధాన రహదారిలో సిలువ మార్గం కార్యక్రమం నిర్వహించారు. ఈ సిలువ మార్గంలో క్రైస్తవుల భక్తిశ్రద్ధలతో సిలువను మోసుకొని ప్రభువుని ఆరాధిస్తూ కొనసాగారు. మండుటెండలో సిలువ మార్గం సాగిస్తున్న క్రైస్తవ జనానికి స్థానిక జమియా మసీదు సంఘ ముస్లిం సోదరులు మార్గ మధ్యలో చల్లటి మంచినీళ్ల మజ్జిగ అందించారు. సోదరా భావంతో క్రైస్తవ్యాన్ని గౌరవించి సఫారియలు చేసిన ముస్లిం సోదరులకు క్రైస్తవ భక్తులు ధన్యవాదాలు తెలిపారు. **తిరువూరు :** ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా నిలిచిన రోజు గుడ్ ఫ్రైడే అని తిరువూరు ఆర్సీఎం చర్చి ఫాద ర్ విజయకుమార్ అన్నారు. పట్టణంలో, గ్రామాల్లోని చర్చిలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, శిలువ మార్గం నిర్వహించారు. తిరువూరు ఆర్సీఎం చర్చి పరి ధిలోని పలు గ్రామాల విశ్వాసులు అధిక సంఖ్య లో శిలువ మార్గంలో పాల్గొన్నారు. తిరువూరు సీఎస్ఐ రాజుపేట, టౌన్ చర్చిలలో, మల్లెల, గానుగపాడు, లక్ష్మీపురం, కాకర్ల, కొమ్మిరెడ్డిపల్లి, చింతలపాడు, ముష్టికుంట్ల, వాముకుంట్ల, రోలుపడి, ఆంజనే యపురం, కోకిలంపాడు, జి.కొత్తూరు, చౌటపల్లి, టేకులపల్లి, ఎరుకోపాడు, ఎర్రమాడ, వావిలాల, రాజుగూడెం, పెద్దవరం తదితర గ్రామాల్లోని క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. **కంచికచర్ల :** కంచికచరూలలో గుడ్ ఫూరైడే వేడుకలు శు కూరవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఉదయాన్నే ఆయా చర్చిలలో ప్రత్యేక పూరారధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు విగ్రహాన్ని శిలువతో ప్రత్యేక వాహనం పై ఉంచి కంచికచర్ల పుర వీధైల్లో ర్యాలీ నిర్వహించారు. కీసర, గనడేపల్లి, చెవిటికల్లు, కొత్తపేట, బత్తినపాడు తదితర గ్రారమాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. **నందిగామ :** నందిగామ మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువ తో నందిగామ పట్టణ పురవీధులలో ర్యాలీ ఊరేగింపు నిర్వహించారు. నందిగామ ఆర్ సి ఎం చర్చి నుండి మెయిన్ బజార్ వరకు ఏసుక్రీస్తు సిలువ ప్రదర్శన చేశారు. రాఘవపురం, రామిరెడ్డి పల్లి, కమ్మవారిపాలెం సిలువ గిరి గ్రామాలలోని పరిశుద్ధ దేవాలయం ,ఆర్ సి యం, సిఎస్ఐ చర్చిలో ప్రార్థనా మందిరాల్లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, సిలువ గిరి రెవరెండ్ ఫాదర్ ఫెలోమెన్ రాజు, వేలంగిణీమాత చర్చ్ రెవరెండ్ ఫాదర్ డి విజయరాజు, డిబిహెచ్ చర్చి రెవరెండ్ ఫాదర్ జోజిరెడ్డి, పలు చర్చి ఫాదర్స్ తేజ పవన్ బ్రదర్స్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు చోట్ల మజ్జిగ పంపిణీ చేశారు. **విజయవాడ అర్బన్ :** గుణదల మేరీ మాత స్వరూపం దగ్గర నుండి కొండపైన ఉన్న సిలువ వరకు సిలువ మార్గం నిర్వహించారు. రెవ. ఫా.యేలేటి విలియం జయరాజు, పుణ్యక్షేత్ర డైరెక్టర్, విచారణ గురువు రెవ.ఫా బర్రె జాన్ పీటర్, కార్మెల్ నగర్ విచారణ కర్తలు దివ్య వాణి ఛానల్, రేడియో, విజయవాడ ఇన్చార్జి రెవ.ఫా కొలకని మరియన్న ఎడ్యుకేషనల్ డైరెక్టర్, రెవ.ఫా. కొలకని కుమార్ రాజా బిషప్ సెక్రటరీ, రెవ.ఫా బి.వినయ్, జి.బాలస్వామి, కె.ప్రతాప్ ఈ సందర్భంగా అనేక మంది కతోలిక విశ్వాసులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట, గంద్రాయి, మల్కాపురం, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి, తక్కెలపాడు, చిల్లకల్లు, గౌరవరం, ముక్యాల, బూదవాడ, కే అగ్రహారం, జయంతిపురం తదితర గ్రామాలతో పాటు పట్టణంలోని ఆర్‌సియం, సిస్ఐ ఫెలోషిప్, పెంతుకోస్తు, హెబ్రోన్ తదితర సంఘాల్లో తెల్లవారుజాము నుండే క్రైస్తవులు చర్చిలకు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌సిఎం చర్చి రెవరెండ్ ఫాదర్ గుడిసె జయరాజు ఆధ్వర్యంలో మాలధార్లు, విశ్వాసులు, సంఘస్తుల ఆధ్వర్యంలో సిలువ మార్గంలో గుర్తించిన 14 స్థలాల్లో ఏసుక్రీస్తు సిలువ మోసిన విధానంపై ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచానికి శాంతి సందేశాన్నిస్తూ జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణ పురవీధులలో క్రైస్తవ సోదరులతో సిలువను భుజాన ఎత్తుకొని ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **వత్సవాయి :** వత్సవాయి పెనుగంచిప్రోలు గ్రామంలోని మానవాళి శాంతి సందేశం క్రీస్తు చరితం అన్ని పాధర్ క్రీస్తు రాజు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లోని క్రైస్తవ సోదరి, సోదరులు "గుడ్ ఫ్రై డే" సందర్భంగా సిలువ మార్గంను పెనుగంచిప్రోలు పడమర బజారు ఆర్‌సిఎం చర్చి వద్ద నుండి తూర్పు బజారు ఆర్‌సిఎం చర్చి మీదుగా ముచ్చింతాల ఆర్‌సిఎం చర్చి వరకు క్రైస్తవ సోదరులు ర్యాలీగా సిలువ మార్గం శుక్రవారం నిర్వహించారు. **మైలవరం :** గుడ్ ఫ్రైడే శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వ మానవాళి రక్షణ కోసం మహా పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు ఎటువంటి తప్పు చేయకుండానే సిలువ మరణం పొందారని మైలవరం కతోలిక విచారణ గురువు కె.అనిల్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అనంతరం వందలాదిగా క్రైస్తవులు సిలువను మోస్తూ సిలువ మార్గ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైలవరం కతోలిక విచారణ పరిధిలోని 16 సంఘాల విశ్వాసులు 20 అడుగుల సిలువ మ్రానును మోస్తూ భక్తిశ్రద్ధలతో సిలువ గీతాలను ఆలపిస్తూ మైలవరం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.


కంచికచర్లలో శిలువ మార్గం నిర్వహిస్తున్న క్రైస్తవులు

అల్లాపురం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో పనిచేయడం కత్తి మీద సాములా మారిందని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అందరిలో టెన్షన్ టెన్షన్ నెలకొంది. అల్లాపురం పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు సస్పెన్షన్ వేటు గురికావడమే అందుకు కారణం. అయితే సక్రమంగా పనులు చేయడం లేదని, చెత్త సరిగా సేకరణ చేయడం లేదని సదరు ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొనడం అధికారుల్లో చర్చనీయాంశమైంది. విచిత్రం ఏంటంటే పంచాయతీలు అధికంగా పన్నుల వసూలు చేయడం, ఉదయం ఏడు గంటలకే వెళ్లి చెత్త సేకరణ పనులు పరిశీలించడంలో కార్యదర్శి ముందున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే... అల్లాపురం పంచాయితీ కార్యదర్శి పి.ఉమామహేశ్వర రావును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం ఆదేశాలిచ్చారు. గ్రామంలో పన్నులు వసూలు చేయడంలో వెనుకబడటంతో పాటు తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయటంలో, స్వర్ణ పంచాయితీ పోర్టల్ను అప్డేట్ చేయడంలో కార్యదర్శి వెనుకబడినట్లుగా పేర్కొన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ చేయడంలో, అధికారుల ఆదేశాలను అమలు చేయడంలో విఫలం కావటంతో సస్పెన్షన్ చేసినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. ఇన్చార్జి బాధ్యతలను వేరొకరికి అప్పగించాల్సిందిగా ఎంపీడీవోకు ఆదేశాలు ఇచ్చారు. సదరు సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దయ్యేవరకు కార్యదర్శి గ్రామాంతరం వెళ్లడానికి వీల్లేదని పేర్కొన్నారు.

డ్రైనేజీస్ శంకుస్థాపన వ్యవహారం కొంపముంచింది...?

ఇదిలా ఉండగా.. ఇటీవల అల్లాపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన చేయటం వివాదస్పదం అయ్యింది. ప్రోటోకాల్కు భిన్నంగా వ్యవహరించారని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కలెక్టర్కు ఫిర్యాదు వెళ్లాయి. ఈ నేపథ్యంలో సస్పెన్షన్ వేటు పడటం గమనార్హం. అయితే మండల పరిషత్ నుంచి డ్రైనేజీ నిర్మాణానికి లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. ఆ గ్రామ టిడిపి నాయకులు పనులు చేపట్టేందుకుగాను టిడిపి మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావును పిలిచి కొబ్బరికాయ కొట్టించారు. అయితే ఎమ్మెల్యేకి, జాస్తికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జాస్తిచేత కొబ్బరికాయ కుట్టించడం ఎమ్మెల్యే ఆగ్రహానికి కారణమైందని పార్టీ నాయకులు అంటున్నారు.

అధికారిగా ఉండి ఎమ్మెల్యేకి తెలియకుండా పార్టీలోని ప్రత్య ర్థులతో కొబ్బరికాయ కొట్టిస్తుంటే కార్యదర్శి ఏం చేస్తు న్నాడని ప్రశ్న తలెత్తింది. ఒకరకంగా సస్పెన్షన్ వేటు వెనుక ఇది ఒక కారణమనే వాదన వినిపిస్తుంది. ఈ క్రమంలో మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్య దర్శులు.. ఇలాగైతే పనిచేయలేమని మనోవేదనకు గురవుతున్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పి



ప్రధానన్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి.గోపి ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్రావు శుక్రవారం న్యాయమూర్తి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయవ్యవస్థ, భద్రతా వ్యవస్థ లు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పని చేయాలని ఇరువురు ఆకాంక్షించారు. న్యాయశాఖకు పోలీసుశాఖకు ఉన్న సంబంధ బాంధవ్యాలు మరింతగా మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా పూర్తి సహాయసహకారాలు కావాలని, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు బందరు డిఎస్పి సిహెచ్ రాజా , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు , చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మణి ప్రభాకరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహోన్నత సేవామూర్తి మణి ప్రభాకరరావు

ప్రజాశక్తి-ఘంటసాల : మహోన్నత సేవామూర్తి మణి ప్రభాకరరావు అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకొక్కిలిగడ్డ మణి ప్రభాకరరావు ఇటీవల మృతి చెందగా శుక్రవారం బుద్ధ ప్రసాద్ మణి ప్రభాకరరావు స్వగహంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని స్థాయిలో ఉత్తమ విద్యా బోధన అందించిన మణి ప్రభాకరరావు, సమాజంలోని నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఫీజులు క్రమం తప్పకుండా చెల్లిస్తూ ప్రోత్సహించి ఉన్నత స్థాయికి చేరుకునే వరకు సంపూర్ణ సహకారం అందించారని స్మరించుకున్నారు. దాదాపు 150 మంది విద్యార్థులు మణి ప్రభాకరరావు సహకారంతో ఉత్తమ విద్యావంతులుగా ఎదిగారన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా విస్తత సమాజసేవ చేయడంతో పాటు, స్పోర్ట్స్ పోటీలకు విశేష సహకారం అందించే వారన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యునిగా ఉత్తమ సేవలు అందించారని స్మరించుకున్నారు. కార్యక్రమంలో హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లిపెద్ది అజయ్ బాబు, టీడీపీ నాయకులు పరిశే మౌళి, విశ్రాంత ఈఓఆర్డి దాసి సీతారామరాజు, మణి ప్రభాకర్ బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

24న సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ధర్నా



గుడివాడలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఈనెల 24న అన్ని కలెక్టరేట్ల ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కెవి గోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో శాంక్షన్ చేసి పెండింగ్లో ఉన్న క్లైములను వెంటనే నిధులు చెల్లించాలని, లేబర్ కోడ్లను రద్దుచేయాలని, సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని, కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని తదితర అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి, కార్పెంటర్ యూనియన్ పట్టణ ప్రెసిడెంట్ కోరం రాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గుడివాడ పట్టణ ప్రెసిడెంట్ బాబుజి, గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 వ తారీకున మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే నిరసనను జయప్రదం చేయాలని కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుండ బత్తుల ఆంజనేయస్వామి భవనంలో సోదా బత్తుల నాగ సూరిబాబు అధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్క్ కార్యదర్శి సభ్యులు కొమ్మలపాటి రవి, మండల బంటుమిల్లి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, అజయ్ ఘోష్, గొల్లపల్లి శేషుబాబు పాల్గొన్నారు

మే 5న నిరసనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయని అందువలన వ్యవసాయ కార్మికులు నిరుపేదలు ఐక్యంగా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. ఉపాధి సమస్యలపై ములపర్రు గ్రామంలో ఉపాధి పరిరక్షణ యాత్రలో భాగంగా నాయకులు మాట్లాడారు. సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజీ శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి పని వందరోజుల నుండి 200 రోజులు పెంచాలని, కనీస వేతనం 600 రూపాయలు



ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయొద్దని తదితరు డిమాండ్ల సాధన కోసం మే 5వ తారీకు జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగిశెట్టి చంద్రశేఖర్, మండల నాయకులు నాగిశెట్టి కృష్ణ, గౌరిశెట్టి రమేష్ పాల్గొన్నారు



కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు మొహాలీలో జరిగిన 2వ ఇంటర్ డిస్ట్రిక్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ హాకీ పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 3వ తరగతి విద్యార్థి జె.స్నిగ్ధ, 5వ తరగతి విద్యార్థి పి.కారుణ్యలు 3వ స్థానం సాధించారు. విద్యార్థులు, కోచ్ పి.ఎన్.వి.ఎన్.అయ్యప్పలను పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతిలు అభినందించారు.



లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎదగాలి : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ఐఎన్టిఎస్ ఓ పరీక్షలలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ల్యాప్ టాప్,ట్యాబ్ ,స్మార్ట్ వాచెస్, హెడ్ సెట్ ,స్కై బ్యాగ్స్, గెలుపొందారు. సందర్భంగా విజేతలకు శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు వెంకట్రాం, తూర్పు కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మొత్తం 174 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్లు గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ డి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి సారధికి ఘన స్వాగతం



విమానాశ్రయంలో మంత్రికి స్వాగతం పలికిన గన్నవరం టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో శుక్రవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్న సమాచార శాఖ, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథికి ఘన స్వాగతం లభించింది. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, గన్నవరం మాజీ ఏఎంసి చైర్మన్, గన్నవరం ఎయిర్పోర్ట్ అభివద్ధి కమిటీ డైరెక్టర్ పొట్లూరి బసవరావు, గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కంభంపాటి కోటేశ్వరరావు, నిడమర్తి బుజ్జా రావులు స్వాగతం పలికారు. మంత్రి పార్థసారథి పుట్టినరోజు కావడం తో గన్నవరం విమానాశ్రయంలో గజమాలతో శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం విమానాశ్రయానికి భారీగా చేరుకున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

తడి,పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు : పచ్చనిమొక్కలతోనే మానవుని మనుగడ సాధ్యమని జిల్లా పంచాయతీ అధికారిణి అరుణ సూచించారు. కంకిపాడు మండలంలోని గొల్లగూడెంలో ఆమె పర్యటించారు. ఉదయాన్నే అరుణ గ్రామానికి చేరుకొని తడిపోడి, చెత్తపై అవగాహన కల్పించారు. విస్తరణ అధికారిణి కిరణ్మయి, పంచాయితీ కార్యదర్శి అల్లూరి శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.



జామియా మసీదు నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక జామియా మసీదు నూతన కమిటీ శుక్రవారం ఎన్నిక జరిగింది. కమిటీ అధ్యక్షునిగా షేక్ జానీ ఉపాధ్యక్షుడిగా షేక్ యాసిన్ సెక్రటరీగా సయ్యద్ అక్రం, కోశాధికారిగా షేక్ నాగూర్ భాష కమిటీ సభ్యులుగా షేక్ తూరాబ్, షేక్ బుజ్జి, షేక్ ఇలియాజ్, షేక్ బాజీ, షేక్ చాంద్ బాషా, షేక్ నజీర్, సయ్యద్ ఫరీదుల్లా, షేక్ సుభాని షేక్ నాగూర్, షేక్ ఫయాజ్, షేక్ నాగుల్ మీరా సయ్యద్ ఖాజా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



మైలవరంలో అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - మైలవరం : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బైపాస్ రోడ్‌లోని పెట్రోల్ బంకు, గ్యాస్ గోడౌన్‌ల వద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా అదుపు చేయాలో డెమో ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం అగ్నిమాపక అధికారి ఎం.గౌతమ్, సిబ్బంది ఎన్.వి.వి.ప్రసాద్, రవిబాబు, ఉదయ్ కుమార్, వెంకటేష్ నాయక్, తిరుపతి వెంకయ్య పెట్రోల్ బంక్ , గ్యాస్ గోడౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి ఎంఎల్ఎ సాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో యాక్సిస్ ఎటిఎం వద్ద ఆటో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులు రూపన పుల్లయ్య మరో వ్యక్తి శివరాత్రి వెంకటేశ్వరరావు తీవ్ర గాయాలపాలయ్యారు. అదే సమయంలో విజయవాడ నుండి జగ్గయ్యపేట వస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకొని వారి ఇరువురిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



'అంటరాని విశ్వ విజేత' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ దేవానంద్ కుమార్ రచించిన అంటరాని విశ్వ విజేత అనే గ్రంథాన్ని ప్రవాస భారతీయులు, కళాశాల ధాత డాక్టర్ లకిరెడ్డి అనిమిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని గ్రంథ రూపంలో తీసుకొచ్చిన దేవానంద కుమార్ అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బిఆర్సి కళాశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇ ల్లా రవి, అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి బెయిల్

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలులో గత నెల 18న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి చిన్న తిరుణాల సందర్భంగా ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనకు సంబంధించి వైసిపి కార్యకర్తలకు ఇద్దరికి బెయిల్ మంజూరు అయిందని పోలీసు వర్గాలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి 60 మందిలో పదిమందికి ఇప్పటికే బెయిల్ మంజూరు అయిందని ఈ కేసులో తాజాగా గుని శెట్టి మణికంఠ డేరంగుల యాదగిరికి నందిగామ కోర్టు వారు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

సిఐటియు జిల్లా కార్యదర్శి కమల



ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం భవన నిర్మాణ కార్మికుల సమావేశం, పెనుగంచిప్రోలు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సముద్రాల వెంకట్రావు అధ్యక్షతన సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని, మెమో 1214 రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు చెల్లించాలని, సంక్షేమ పథకాల అమలు కోసం వసూలు చేసిన సెస్ నిధులను, కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు పెట్టాలని, భవనిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల ఏప్రిల్ 24న బిల్డింగ్గ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అన్ని పట్టణ మండల కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాల్లో బిల్డింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పెనుగంచిప్రోలులో జరిగిన బిల్డింగ్ కార్మికుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, పథకాలు అమలు చేస్తామని, ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు ప్రచారం చేశారన్నారు. పది నెలలు పూర్తయినా కూడా ఇచ్చిన హామీ అమలకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. సిఐటియు ఆధ్వర్యంలో, అనేక సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టం ఆధారంగా అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యిందని, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అవసరమైన నిధులు కోసం, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సెస్ చట్టం కూడా చేయబడిందన్నారు. సంక్షేమ పథకం అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మెమో 12 14 రద్దు చేసి, పథకాలు అమలు చేయాలని కార్మికులు చేస్తున్న పోరాటాలకు ఆనాటి టిడిపి, జనసేన నాయకులు మద్దతు తెలియజేస్తూ తన అధికారంలోకి వస్తే మెమో 1,214 రద్దు చేస్తామని, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్దిస్తామని, నోటిమాటగా చెప్పటమే కాకుండా, తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన దాని ప్రకారం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు సిఐటియు మండల కార్యదర్శి, దారా నాగేశ్వరరావు, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, వీర్ల నరసింహారావు, వీరౌవుతల తిరుపతిరావు పోడుగు గోపాలరావు, ఆంతటి శ్రీను, చింతమాల రమేష్, కురుదల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరైన చైర్మన్ రాఘవేంద్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 17న తిరుపతిలో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగయ్యపేట మున్సిపాలిటీ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా పరిగణించి, విభజన అనంతరం అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతంగా భావిస్తూ రాష్ట్రం, మున్సిపాలిటీలకు 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులో 'అవసరాధారిత నిధుల కేటాయింపు విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం కింద జగయ్యపేట మున్సిపాలిటీకి టిఐడిఇ గ్రాంటు ద్వారా రూ.75 లక్షలు జిటిఎస్ నిర్మాణం కోసం మంజూరైంది. కానీ మున్సిపాలిటీ విస్తీర్ణం 4 కిలోమీటర్ల కన్నా ఎక్కువ కాకపోవడం వల్ల ఆ నిధులు ఉపయోగపడలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి మున్సిపాలిటీకి వాటి ప్రత్యేక అవసరాల ఆధారంగా వినియోగానికి స్వేచ్ఛ కలిగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. తద్వారా ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులను స్థానికంగా అమలు చేయవచ్చని తెలిపారు. 16వ ఆర్థిక సంఘం నిధులపై మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సలహాలతో కూడిన వినతిపత్రాన్ని 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తాళ్లూరి ట్రస్ట్ సేవలు అభినందనీయం : ఎంఎల్ఎ సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు 5 మార్చి 2025 నుండి 17 ఏప్రిల్ 2025 40 రోజులపాటు రోగులకు, స్థానిక ప్రజానీకం కొరకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు శిబిరాన్ని సందర్శించి రోగులకు నందిగామ ప్రజానీకానికి అల్పాహార విందు వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 రోజుల నుంచి నందిగామ గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు, నందిగామ ప్రజానీకానికి అల్పాహార వితరణ చేసిన వీరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తాళ్ళూరి రజనీకాంత్, అరుణ, డేవిడ్ సన్, హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, రోగులు, పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుడ్ ఫ్రైడే సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యాన శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. రాణిగారితోట సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్ పాల్గొని క్రైస్తవులకు గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ మానవుల పట్ల క్రీస్తు గొప్ప ప్రేమను చూపారని అన్నారు. క్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చంద్రశేఖర్, కెవిపిఎస్ నాయకులు కె.వెంకటేశ్వరరావు, ఆదాం, వరప్రసాద్, మోహన్ రావు, కష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



దివిస్ ఉద్యోగ నియామకాలకు విశేష స్పందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జెఆర్సిబి విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం దివిస్ లేబరేటరీ వారి ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల కోసం జగ్గయ్యపేట, నందిగామ పరిసర ప్రాంతాలలోని బీఎస్సీ, కెమిస్ట్రీ చదివిన సుమారు 60 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. దివిస్ లేబరేటరీస్ హెచ్‌ఆర్ మేనేజర్ హరికృష్ణ హాజరైన అభ్యర్థులకు నైపుణ్యాలను పరిశీలించి ఎంపిక చేశారు. ఎంపికయిన వారి జాబితాని త్వరలో కంపెనీ ద్వారా కళాశాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ, యువకులకు ముందుగా ఎంపిక, పరీక్ష విధానం, ఇంటర్వ్యూ, మెళకువలను దివిస్ లేబరేటరీ హెచ్.ఆర్.మేనేజర్ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు రంగాపురం నరసింహారావు, ఈశ్వరయ్య శెట్టి, ఉదయభాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ కె.ఎన్ రమేష్, వైస్- ప్రిన్సిపల్ జల్లా తిరుపతిరావు, డైరెక్టర్లు వెంకటేశ్వరరాజు, వి.వి.ఎల్. నారాయణరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వాడం శ్రీమతి లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 నుండి 92 వరకు 6 నుండి పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో వెల్వాడం మెయిన్ సెంటర్లో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద శుక్రవారం గుడ్‌ఫ్రైడే పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ చేశారు. తోట అచ్చమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తోట తిరుపతిరావు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా లక్కిరెడ్డి చిన్న పుల్లారెడ్డి, తిరుపతిరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఒక సంఘంగా ఏర్పడి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు గూడూరు నాగిరెడ్డి, ఆనం వెంకటేశ్వరరావు, తాలూరి మురళి, వేముల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

హేమాద్రి ప్లాంట్‌ను పున:ప్రారంభించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో ఎస్ఆర్ఎమ్ గ్రూప్ సౌజన్యంతో హేమాద్రి పరిశ్రమను డిస్పాచ్ కొనసాగిస్తున్న యాజమాన్యం ప్రస్తుత సిమెంటు పరిశ్రమలు లాభాల బాటలో లేనప్పటికీ ఓల్డ్ పరిశ్రమ క్వాలిటీ కలిగిన హేమాద్రి సిమెంట్ అయినప్పటికీ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిమెంటు డిస్పాచ్ తయారవ్వటానికి కోల్ టన్నుకి 12వేలు అదనంగా పెంచినప్పటికీ సిమెంటు 300 రూపాయలు గిట్టుబాటు ధర కలిగించక పోవడం వల్ల పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని హేమాద్రి సిమెంట్ ఫ్యాక్టరీ పరిశీలించేందుకు వచ్చిన వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. హేమాద్రి ప్లాంట్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రావును కలిసి పరిశ్రమను పరిశీలన చేసి అనేక విషయాలు శ్రీనివాస్ ద్వారా తెలుసుకొని డిస్పాచ్ ఆగి ఉన్న పరిశ్రమను యధాతధిగా పున ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, నియోజకవర్గ బీసీ సెల్ విభాగ అధ్యక్షుడు జవ్వాజి నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి నాగరాజు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి ఎదగలుగుతారని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆమరగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కోడూరు బాలోత్సవ నిర్వాహకులకు ఘన సన్మానించారు. ఇటీవల కోడూరులో మండల విద్యా కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన బారోత్సవ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలకు అహర్నిశలు శ్రమించి విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మొత్తం 42 మందిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కోడూరు బాలచోస్ పూర్తి నియోజకవర్గస్థాయి బాలోత్సవ నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సాయి చైతన్య మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఘంటసాల : మండల పరిధి లోని ఘంటసాల పాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ నేత కొల్లూరి సాయి చైతన్య వారి కుటుంబసభ్యులను స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. సాయి చైతన్య మతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ ఘంటసాల మండ ల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు పాల్గొన్నారు.

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - గుడివాడ : మైనార్టీల సోదర భావాన్ని రెచ్చగొట్టి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మాజీ మంత్రి పేర్ని నాని ప్రయత్నిస్తున్నారని గుడివాడ టిడిపి మైనార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని ప్రజావేదిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గురువారం గుడివాడలో మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలను టిడిపి మైనార్టీ నాయకులు ఖండించారు. వక్ఫ్ బోర్డు అందరికి సంబంధించిన విషయమన్నారు. గుడివాడలో మైనార్టీలందరూ రాము వెంటే వున్నారనీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు షేక్ సత్తార్, అబ్దుల్ మున్వర్, గుడివాడ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి మొవ్వ : మండల పరిధిలోని మంత్రిపాలెం గ్రామంలో నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మురాల శ్రీనివాసరావు కవిత దంపతులు, జంపాన గురవయ్య మణి దంపతుల, ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి వీరంకి తులసీదాసు, గ్రామ టిడిపి అధ్యక్షులు రజిని కాంత్, టిడిపి నాయకులు ఆత్రేయ, నెరుసు చంద్రశేఖర్, పాల్గొన్నారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



బందరులో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఎదుటివారిని క్షమించడమే గుడ్ ఫ్రైడే ముఖ్య ఉద్దేశమని పెద్ద ఆవుటపల్లి ఆర్ సిఎం విచారణ గురువులు ఫాదర్ తుమ్మల జోసఫ్ అన్నారు. శుక్రవారం మండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్లీవను మోస్తూ 14 స్థలాల ద్వారా క్రీస్తు ప్రభువు అనుభవించిన శ్రమలను జ్ఞపిస్తూ వీదుల్లో ప్రదర్శన నిర్వహించారు. పలువురు మత గురువులు, కన్యా స్త్రీలు,ఉపదేశిలు, దీక్షా పరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గన్నవరం :** . కొండపావులూరు గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఫాదర్ తోకల సురేష్ ఆధ్వర్యంలో సిలువ మార్గం జరిపారు. ఏసుప్రభు పడిన బాధలను చూపిస్తూ గ్రామ వీధులలో సిలువ ను మోస్తూ ప్రదర్శన చేసారు. గన్నవరం ఆర్సీఎం చర్చి, కేసరపల్లి ఆర్సీఎం చర్చ్, ముస్తాబాద్, సూరంపల్లి గ్రామాలలో ప్రదర్శనలు నిర్వహించారు. పాటలతో ప్రభువును ఆరాధించారు. **ప్రజాశక్తి -నాగాయలంక :** నాగాయలంక ఆర్ సీ ఎం ఆధ్వర్యంలో పురవీధులలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఫాదర్ సీహెచ్ జాన్ బాబు శిలువను భుజం మీద పెట్టు కొని మోశారు. స్థానిక సెంటరులో పవిత్ర శుక్ర వారం సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఈ ఊరేగింపులో 12 గ్రామాలకు చెందిన విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండల కేంద్ర మైన గుడ్లవల్లేరు ఆర్‌సిఎం దేవాలయం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఆర్‌సిఎం చర్చి నుండి సిలువను పట్టుకొని నెహ్రూ నగర్, మీదుగా ప్రధాన రహదారుల, సంత రోడ్డు ద్వారా చర్చికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫాదర్ యం. నిరాకల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందివాడ** : ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఆర్ సి ఎం చర్చి నుండి సిలువను పట్టుకొని, ప్రధాన రహదారుల , ద్వారా చర్చికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల సంఘస్తులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మొవ్వ** : గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని చర్చి ఫాదర్ పులిపాక జాకబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్వాసులు సిలువ యాత్ర కూచిపూడి కూడలి పెదపూడి సెంటర్లో నిర్వహించారు. ప్రధాన రహదారిలో సిలువ మోస్తూ గీతాలను అలపిస్తూ నిర్వహించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** స్థానిక ఆర్‌సిఎం చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిలువ యాత్రలో క్రైస్తవ సోదరీ, సోదరీమణులు పాల్గొన్నారు. ఈ శిలువ యాత్ర ఆర్సీఎం చర్చి నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, జిల్లా కోర్ట్ సెంటర్, బస్ స్టాండ్, రేవతి సెంటర్ ,కోనేరు సెంటర్ నుంచి ఫోర్ట్ రోడ్ , బుట్టాయిపేట, రామానాయుడుపేట, నాయుడుబడ్డీ సెంటర్ ,పరాసు పేట మీదుగా సాగింది.**ప్రజాశక్తి-ఉయ్యూరు** : గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని 4వ వార్డు ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో శు క్రవారం శిలువయాత్ర ఘనంగా నిర్వహించారు. చర్చి ఆవరణనుంచి వందలాదిగ వి శ్వాసకులు వెంటరాగా దైవ ప్రార్ధనలతో బయలుదేరిన శిలువయాత్ర బస్ స్టాండ్ సెం టర్, తోట్లవల్లూరు రోడ్డు, శివాలయం రోడ్డు, ప్రధాన సెంటర్కు చేరుకుని తిరిగి బస్ సెంటర్ మీదుగా చర్చికి చేరుకుంది. 4వ వార్డు ఆర్సీఎం చర్చిఫాదర్ రెవరెండ్ మద్దాలి వరప్ర సాద్, అసిస్టెంట్ ఫాదర్ అజయ్, 4వ వార్డు కౌన్సి లర్, నగరపంచాయతీ వైస్ చైర్మన్ సోలె సురేశ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా 3వేల మందికి అ న్నసమారాధన చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్దానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్(ఆర్‌సిఎం) చర్చి ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయ గురువు అందుగుల శ్రీకాంత్, స్దానిక కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపూరి చిన్న తేరేజమ్మ (ఆర్‌సిఎం-2) దేవాలయంలో ఫాదర్ మందపాటి లూయిస్‌లు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. శిలువ మార్గాన్ని పురీటవధుల్లో శిలువ పాటలను ధ్యానిస్తూ ప్రత్యేక ప్రార్ధనతో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని కోటగిరిలంక ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ జి సురేష్ ఆధ్వర్యంలో అవనిగడ్డ పురవీధులలో క్రైస్తవులు సిలువ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సిలువ ఎత్తుకొని నడిచారు. అదేవిధంగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం కూడా సిలువ సిలువ మోశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మాజీ ఎంపీపీ ది డ్ల ప్రసాద్, ప్రభుదాస్, కర్ర సుధాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మండలంలోని మంటాడ, తాడంకి, లంకపల్లి, కష్ణాపురం గ్రామాల్లో సిలువ యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మేడూరు సిబిసిఎంసి చర్చి పాస్టర్ రెవరెండ రాజారత్నం, పాస్టర్ సామేలు, వినోద రావు తదితరులు పాల్గొన్నారు.

ఎపిసిఇఎ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-బంటుమిల్లి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సేవా సంఘం ఎపిసిఇఎ బంటుమిల్లి తాలుకా యూనిట్ ఎన్నికలు శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగంణం మీటింగు హాలలో జరిగాయి. అధ్యక్షుడిగా ఎన్. సురాంత్, సహాధ్యక్షుడిగా జి. శివరామకష్ణ, కార్యదర్శిగా జి. రామకష్ణ, కోశధికారిగా జి. శివ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. భరత్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎమ్ శ్రీనివాసరావు, అబ్దుల్ సమద్, సూరిబాబు, డి. ధనలక్ష్మి, జి.హైమతతి, ఎమ్. ఎ. రామకష్ణ, సంయుక్త కార్యదర్శులుగా ఎన్, మసుదాబాన్, లేళ్ల ఏసుకుమారి, టి. రాజు, శ్రీమతి ఎమ్ కరిష్మ తదితరులు ఎన్నికయ్యాలు. వీరిని పలువురు అభినందించారు. ఎన్నికల అధికారిగా కె.వి. లోకేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారిగా ఎమ్. వీరచాబు వ్యవహరించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : యూనివర్సల్ ప్రింట్ సిస్టమ్స్, ఉంగుటూరు మండలం, వెన్నుతల గ్రామం నందు, గంటకు 80 లీటర్ల ప్యూరిఫైడ్ సామర్థ్యం కలిగిన ఆల్కాలైన్, యువి పిల్టర్ టెక్నాలజి గల చలి వేంద్రాన్ని యూనివర్సల్ ప్రింట్ సిస్టమ్స్ వారి ఆధ్వర్యంలో గుడివాడ డివిజన్ విద్యుత్ శాఖ డి ఇ. జి బి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. యూనివర్సల్ ప్రింట్ సిస్టమ్స్ యజమాని పామర్తి సుబ్బారావు, ఎస్ ఓ ఎల్ సోల్యూషన్స్, యజమాని పి జి వి దుర్గా ప్రసాద్, ఉంగూటురు మండలం విద్యుత్ శాఖ ఎఈ ఎ. నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ నిలుపుదల రాజ్యాంగ విజయం : కాంగ్రెస్



ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాం గ విరుద్ధమని పలు పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ముస్లిం సంఘాలు సుప్రీం కోర్టుని ఆశ్రయించగా న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఈ చట్టం ప్రస్తుతం నిలుపుదల చేస్తూ కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టును హామీ ఇవ్వడం రాజ్యాంగ విజయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ వారికి సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వమే కన్నేసి చట్టాన్ని తనకు అనుకూలంగా తయారు చేసుకోవడం దారుణమన్నారు. ప్రతిపక్షాలు ఎంత ఆందోళన చేసినా పట్టించుకోకుండా మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం కేవలం సంఖ్యా బలంగా ముందుకు వెళ్లడం శోచనీయమన్నారు. కోర్టు తీర్పు లౌకిక భారత దేశ పునాదులను పటిష్టపరిచిందని గొల్లు కష్ణ అన్నారు ఇప్పటికైనా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కళ్ళు తెరిచి అధికారాన్ని దేశంలోని పేదల కోసం నిరుద్యోగుల కోసం రైతుల కోసం కార్మికుల కోసం వినియోగించాలన్నారు. రాష్ట్రంలోని తెలుగుదేశం జనసేన కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తానా అంటే తందానా అన్నట్టుగా వంత పాడే విధంగా తయారయ్యారన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే బిజెపి చేసిన రాజ్యాంగ వ్యతిరేక చట్టాలు నల్ల చట్టాలన్నిటిని రాహుల్ గాంధీ రద్దు చేస్తారన్నారు.

ఐఎంఎ గుడివాడ శాఖ నూతన కార్యవర్గం నియామకం



నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు

ప్రజాశక్తి - గుడివాడ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడి వాడ నూతన కార్య వర్గం నియామకం జరిగినట్లు గుడి వాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ పాలడుగు వెంకట్రరావు కార్యదర్శి డాక్టర్ పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రాత్రి ఐఎంఏలో జరిగిన సర్వసభ్య సమావేశములో 2025-2026 సంవత్సరానికి గాను అధ్యక్షునిగా డాక్టర్ మాగంటి శ్రీనివాస్, కార్యదర్శిగా డాక్టర్ పునుకొల్లు శ్రీనివాస్, కోశాధికారిగా డాక్టర్ దేవరపల్లి సూరజ్, ఉపాధ్యక్షునిగా డాక్టర్ ఉండవల్లి సురేష్‌బాబు, ఉప కార్యదర్శిగా డాక్టర్ యమ్. సుందరయ్యలు నూతన కార్యవర్గంగా నియమితులయ్యారు. వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ శాఖ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నాలుగు నెలల నుంచి జీతాలు రాక ఇబ్బందులుపడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంజనేయపేటలోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ వివిధ మండలాల్లో గవర్నమెంట్ వాళ్ళ అకౌంట్లకు నెల, 2 నెలలకి జీతాలు పంపిణీ చేస్తుందన్నారు. కానీ గుడివాడకు సంబంధించి అక్షయపాత్రకు వంట ఏజెన్సీని అప్పజెప్పడం ద్వారా కార్మికులకు 4 నెలలు, 5 నెలలు జీతాలు లేటుగా ఇస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వము కోడిగుడ్లు ఉడకపెట్టి జావా కాసి ఇవ్వాల్సిందిగా ప్రతిపాదించారన్నారు. ఇలా చేయటం వల్ల వారికి వచ్చే మూడు వేల జీతం గ్యాస్ బండలకి సరిపోవడంలేదని, తమకంటూ ఏమి మిగలడం లేదని ప్రభుత్వం ఇప్పటికైనా నిత్యవసరకులు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మిడ్ డే మీల్స్ అధ్యక్షురాలు మేరుగు లూర్దు మేరీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాటూరు గ్రామపంచాయతీ కారాలయం వద్ద ఈ వేస్ట్ సేకరణను ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు శుక్రవారం ప్రారంభించారు. మండల పరిధి గ్రామపంచాయతీలు, ఇతర కార్యాలయాల్లో వధాగ పడిఉన్న ఈ వేస్టు సేకరించి బుద్దవరం తరలించినట్టు ఎంపీడీవో తెలిపారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన ఆరోగ్యం, పర్యారణానికి కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, మానవహార ప్రతిజ్ఞ నిర్వహించాలని కార్యద ర్శులకు సూచించారు. ఇళ్లలో వధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బందికి అం దచేయాలన్నారు. కాటూరు సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : వాసవి క్లబ్ గ్రేటర్ బేతవోలు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మందపాడు నైట్ షెల్టర్ ఆశ్రమంలో వృద్ధులకు మజ్జిగ, పళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బీ ప్రసాద్, వాసవి క్లబ్ గ్రేటర్ బేతవోలు క్లబ్ అధ్యక్షులు ఈశ్వరరావు పాల్గొన్నారు.



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపి శివనాథ్, ఎంఎల్‌ఎ ఉమా

ఆర్‌ఎస్ బ్రదర్స్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్దార్థ కూడా పాల్గొన్నారు. ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంరద్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకుప్రభుత్వం ముందు వుంటుందన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షోరూమ్‌లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.

ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్‌లను రద్దు చేయాలి

విజయవాడ : ఈ నెల 22న బిఆర్‌టిఎస్ రోడ్డు వద్ద ఆటోలతో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం విజయవాడ రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీస్ ఆటో కార్మికులతో విస్తృత సమావేశం జరిగింది. అనంతరం పోస్టర్ విడుదలతో పాటు ఆటోలకు పోస్టర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి దేశ విదేశీ యాప్ లుకారణంగా ఆటో రంగం పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని వదిలేసి విదేశీ యుల జపం చేస్తుందని దీనిలో భాగంగానే ఆటో,టాక్సీ డ్రైవర్లను దోపిడీ చేస్తున్న ఓలా, ఊబర్, ర్యాపిడ్ వంటి విదేశీ యాప్‌లను రద్దు చేసేందుకు ముందుకు రావడం లేదని కనుక పోరాటాల ద్వారానే ఇది సాధ్యపడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కూటమి అమలు చేయటం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేస్తున్నారని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా మే 20,వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె. దుర్గారావు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యం. హనుమంతరావు, పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు పి.తిరుపతయ్య, యం.కొండలరావు,జె. సూర్యనారాయణ, బి, వెంకటేశ్వరరావు,బి.లక్ష్మణ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణలో ఆర్.లక్ష్మయ్య, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, దుర్గారావు తదితరులు

క్రీడా రాజధానిగా అమరావతి అభివృద్ధికి కృషి : ఎంపి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్రప్రదేశ్ కావటంతో పాటు రాజధాని అమరావతి ప్రాంతం దేశానికే క్రీడా రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులోని ఎసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీలను శుక్రవారం ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. వార్తా సేకరణలో నిరంతరం తలమునకలై వుండే పాత్రికేయులందరూ కలిసి ఆడుతున్న ఈ అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీల్లో పది క్రికెట్ టీమ్‌లు తలపడనున్నాయి. కేశినేని ఫౌండేషన్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, శాప్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు ఈ టోర్నమెంట్‌లో తలపడనున్న పది జట్లుకు అభినందనలు తెలిపారు. అనంతరం బెజవాడ మీడియా–సెక్రటెరియట్ ఐఅండ్ పిఆర్ జట్లకు మధ్య జరిగే మ్యాచ్ కి టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సరదాగా కాసేపు ఎంపి కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు. ఐపీఎల్ ప్రారంభమై 17సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో తన సొంత నిధులతో గవర్నమెంట్ పాఠశాలల్లోనే కాకుండా, గ్రామ, వార్డ్ స్థాయిల్లో



క్రీడాకారులతో ఎంపి, శాప్ చైర్మన్

కూడా క్రికెట్ జట్లు తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రణాళిక బద్ధంగా గ్రౌండ్స్ వుండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ వార్తల సేకరణలో నిత్యం శ్రమిస్తున్న జర్నలిస్టులకు ఈ క్రికెట్ మ్యాచులు ఆటవిడుపుగా వుంటాయన్నారు. క్రీడల ప్రచారానికి ప్రాతికేయుల సహకారం అవసరమన్నారు. వరకు అన్ని గ్రామాల్లో క్రీడల అభివృద్ధిపై శాప్ దృష్టి సారించిందన్నారు. అలాగే వేసవి సెలవుల సందర్భంగా 5 లక్షల మంది పిల్లలకు వేసవి శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

పెప్స్ బ్రాండ్ నుండి నూతన ఉత్పత్తులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నవ్యత, నాణ్యత సమ్మిళితమైన నాలుగు కొత్త రకాల పరుపుల శ్రేణిని పెప్స్ ఆవిష్కరించిందని పెప్స్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ జి.శంకర్ రామ్ తెలిపారు. నగరంలోని హోటల్ వివంతలో శుక్రవారం నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెప్స్ కంఫర్ట్, పెప్స్ సుప్రీం, పెప్స్ రెస్టోనిక్ మెమరీ ఫోమ్ అనే ఉత్పత్తులు ఎంతో సౌకర్యవంతమైనవి, మన్నిక కలిగినవని తెలిపారు. మనిషి ఆరోగ్యానికి మంచి నిద్ర చాల అవసరం అని, అందుకోసమే పెప్స్ వినియోగదారుల ఆరోగ్యం శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని వారికి అనుకూలమైన పరుపులను వారు ప్రశాంతంగా నిదురించుటకు ప్రవేశపెట్టినదని తెలిపారు. పెప్స్ సుప్రీమ్ ఎలాటి నిద్రా భంగం కలగకుండా ప్యాకెట్ స్ప్రింగులు కలిగి హాయిగా నిద్రించేందుకు వీలుగా రూపొందించారన్నారు. ప్రపంచంలోని అత్యంత అధునాతన పాకెట్డ్ స్ప్రింగ్ టెక్నాలజీతో తయ్యారైన ఈ పరుపులు మన్నిక, సౌకర్యం కలిగి ఉంటాయని



మాట్లాడుతున్న శంకర్ రామ్

తెలిపారు. పెప్స్ రెస్టోనిక్ మెమరీ ఫోమ్‌తో పాటు పెప్స్ సానిబెల్ బోన్నెల్ ప్లష్ మెమరీ ఫోమ్, పెప్స్ ఆర్డెన్ పాకెట్డ్ ప్లష్ మెమరీ ఫోమ్ వంటి రెండు రకాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోను పెప్స్ 5 ప్రత్యేకమైన స్టోర్లు 600 మల్టీ–బ్రాండ్ స్టోర్లను కలిగి తన స్థానాన్ని పటిష్టం చేసుకుందని తెలిపారు.

నేడు ఈ - వేస్ట్ సేకరణ

కమిషనర్ రమణబాబు

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి నెల 3వ శనివారం – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యములో శనివారం ఈ వేస్ట్ సేకరణలో భాగంగా అవగాహన ర్యాలీ, మానవహారాలు, ప్రతిజ్ఞ చేపట్టనున్నట్లు కమిషనర్ రమణబాబు శుక్రవారం తెలిపారు. ఈ వేస్ట్ వల్ల పర్యావరణంపై దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేస్ట్ సేకరణలో భాగంగా నందిగామ పురపాలక సంఘం గాంధీ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కిడ్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. రామకృష్ణ విద్యానికేతన్ స్కూల్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

తాగునీటికి ఇబ్బందులు రాకూడదు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - వత్సవాయి : సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండలంలోని పెంటేల వారి గూడెం గ్రామంలో 41 లక్షలతో చేపట్టిన చెరువు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీరు ఉంటే పశువులకు నీరు అలాగే భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని అన్నారు. వేసవిలో ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఇది అభివద్ధి పనులు పురోగమినిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పాటి రమేష్, పెండ్యాల నరేష్, కిలారి సూర్యనారాయణ పెంట్ల శ్రీనివాసరావు ఏయ్ రామ నరసింహ, డిఇ సత్యనారాయణ పైసలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 'వక్ఫ్' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



కొండపల్లిలో...

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, ఎ.కొండూరు, తిరువూరు : లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ప్రజాశక్తి ప్రచురించిన 'వక్ఫ్' ప్రత్యేక సంచికలు శుక్రవారం పలుచోట్ల ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం కొండపల్లి మషాఇఖ్ మస్జిద్ వద్ద ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎం.మహేష్ ఎస్‌కె బాషా, ఇ కొండలరావు. ఎన్ బాజ్జీ, ముస్లిం మైనార్టీ పెద్దలు ఇంతికాబ్ రజ్వి, షేక్ బాషా, అహ్మద్, బాబు, సుభాని, మునీర్, దావూద్, వలి, బషీర్, షరీఫ్ పాల్గొన్నారు. అలాగే ఏ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి.ఆనందరావు, ఎఎంటి కె.దర్బార్ అండ్ దర్గా పితాధిపతి ఎండి ఖాజా మొహిద్దిన్, ఎండి జాఫర్ షరీఫ్, ఎం. కాజా మొహిద్దిన్, ఎండి అశుదుల్లా, ఎంఎ ఖాదర్, జాఫర్, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు. తిరువూరులోని జామియా మసీదులో బైపాస్ రోడ్డులోని మస్జిద్ వద్ద ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, మోటూరి చింతయ్య, పంతంగి శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావు, సత్తార్ పాల్గొన్నారు.



చీమలపాడులో..



తిరువూరులో...